## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కూరగాయల బండ్లు పంపిణీ

**కంకిపాడు జనవరి18,ప్రభాతవార్త :** మహామనిషి తెలుగుజాతి గౌరవాన్ని నలుదిశలా చాటిచెప్పిన ప్రజల మనిషి స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వర్ధంతి సందర్భంగా వంతెన సెంటర్‌వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి



నివాళులర్పించారు. ఆదివారం మారుపూడి ధనకోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బోడేప్రసాద్ చేతులమీదుగా పేదలకు కూరగాయలబండ్లను పంపిణీ చేసారు. కోయా ఆనందప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శిలము ఆదాం ఆధ్వర్యంలో కొత్త హరిజనవాడలో ఎన్టీఆర్ విగ్రహాన్ని గజమాలలతో ముంచెత్తి నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో అనుమోలు ప్రభాకరరావు, లింగాల భాస్కర్, సంగెపు రంగారావు, కిలారి శ్రీనివాస్, కిలారి వెంకటసుబ్బారావు, బొమ్మిడి అన్నపూర్ణ, చిగురుపాటి శ్రీనివాసరావు, మట్టాజాను, యలమంచిలి ప్రసాదు, మట్టపర్తి బుజ్జి, షేక్ సైదులు పాల్గొన్నారు.

# విజయవాడ వార్త



## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**విజయవాడ తూర్పు, జనవరి 18 (ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఈ నెల 19వ తేదీన కొనసాగుతుందని, మీకోసం,(పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండివినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒకప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికిపీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులోఉండి దరఖాస్తులు స్వీకరిస్తార న్నారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయ శ్రీపింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రెవెన్యూ క్లినిక్ సేవలు కూడాఅందుబాటులో ఉంటాయని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనికలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను మీకొసం.ఏపి.జిఓవి.ఇన్ వెబ్‌సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

## ట్రాఫిక్‌ను మళ్ళించిన పోలీసులు

### ట్రాఫిక్ సిబ్బందిని అభినందించిన సిపి రాజశేఖరబాబు

**విజయవాడ కార్పొరేషన్, జనవరి 18,ప్రభాతవార్త:** విజయవాడ ట్రాఫిక్ డిసిపి షేక్ షరీన్ బేగం స్వీయ పర్యవేక్షణలో ముందస్తు ప్రణాళికలతో, క్షేత్రస్థాయి సమన్వయంతో, అస్త్రం అప్లికేషన్ ద్వారా రియల్ టైం డేటా వినియోగంతో డ్రోన్‌లతో డేటా అంచనా వేసి, నిరంతరం పర్యవేక్షణతో మొదలైన సమగ్ర చర్యల ఫలితంగా ఈ నెల 17న విపరీతమైన రద్దీ ఉన్నప్పటికీ హైదరాబాద్ వైపు ఎక్కడా ట్రాఫిక్ జంక్షన్ ఏర్పడకుండా ట్రాఫిక్ నియంత్రణను విజయవంతంగా నిర్వహించారు. ఆదివాకం రోజు తిరుగు ప్రయాణాల కారణంగా వాహనాల రద్దీ కొనసాగుతున్న దృష్ట్యా ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లో నేషనల్ హైవేపై కొంతమేర ట్రాఫిక్ ఒత్తిడి ఏర్పడుతున్న దృష్ట్యా ట్రాఫిక్ పోలీసులు లా అండ్ ఆర్డర్ పోలీసులతో సమన్వయం చేసుకొని అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టారు. హెవీ వాహననాల వాహన దారులకు రద్దీ లేని సమయాల్లో మాత్రమే విజయవాడ దాటేలా మీ ప్రయాణాలను ప్రణాళిక చేసుకొని ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ వైపు తిరుగు ప్రయాణాలు చేస్తున్న వాహనదారులకు వేగ



నియంత్రణను పాటించమని, ట్రాఫిక్ పోలీసు వారి సూచనలు తప్పనిసరిగా అనుసరించమని, విధుల్లో ఉన్న సిబ్బందికి పూర్తి సహకారం అందించమని, ప్రజల సహకారంతోనే సురక్షిత మైన, సాఫీగా సాగే ప్రయాణాలు సాధ్యమవుతాయని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులను సిపి రాజశేఖరబాబు అభినందించారు.

## మహనీయుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు

**పెనమలూరు జనవరి18,ప్రభాతవార్త :** తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఖ్యాతిని ప్రపంచ నలుమూలల విస్తరింపజేసిన, పేదల సంక్షేమ పథకాల అమలుకు ఆద్యులు స్వర్గీయ నందమూరి తారకరామారావు దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుష్యులు అని మనిషికి మార్గదర్శిగా నిలిచారని పెనమలూరు నియోజకవర్గ శాశనసభ్యులు బోడేప్రసాద్ అన్నారు. ఆదివారం నియోజకవర్గ స్థాయిలో గ్రామగ్రామాన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తెదేపా కార్యాలయాల్లో పలు కార్యక్రమాలను చేపట్టి స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .పోరంకిలో ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే తనయుడు బోడేవెంకట్రామ్ ప్రారంభించారు .బోడే హేమాప్రసాద్ పర్యవేక్షణలో ఎన్టీఆర్ బ్లడ్‌బ్యాంక్ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్, కుమారుడు



బోడే వెంకట్రామ్‌లు రక్తదానం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9నెలల కాలంలో అధికారంలోకి తీసుకువచ్చిన ప్రజానాయకుడని, నేటికి మరణించిచి 30సంవత్సరాలు దాటిన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. 2002నుండి ఏటా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని వేలాది మంది తెలుగు యువత రక్తదానం చేలా, సేవాథృక్పదం కలిగి ఉండేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లనుమోలు ప్రభాకరరావు, కోయా ఆనందప్రసాద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**తిరువూరు, జనవరి 18, ప్రభాతవార్త :** తిరువూరు టౌన్ ఎంపీ కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ జీడిమళ్ళ సత్యవతి ఆధ్వర్యంలో యుగపురుషుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీ కుమ్మరి శాలివాహన వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పేనిపే ఈశ్వర్ అనంతరం పట్టణంలోని పలు అనాథ ఆశ్రమలలో వృద్ధులకు దుప్పటి పంపిణీ చేపట్టారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ మరణం లేని వ్యక్తి ఎన్టీఆర్, తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ మేము వివిధ కార్పొరేషన్ల చైర్మన్‌గా ఈరోజు ఉన్నామంటే అది ఎన్టీఆర్ పుణ్యమేనని, ఈ కార్యక్రమంలో పట్టణ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లెల శ్రీనివాసరావు దుబ్బాక వెంకటేశ్వర్లు హాజ్ కమిటీ డైరెక్టర్ మరియు 17వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ హుస్సేన్ మాజీ ఎంపీపీ గద్దె వెంకన్న కిలారు శివరామకృష్ణ మోదుగు



వెంకటేశ్వరరావు పరిసే రామలింగేశ్వర రావు (రామా) జనసేన పార్టీ నాయకులు లింగినేని సుధాకర్ (అడ్వకేట్) దుక్కిపాటి కాశీ వరప్రసాద్ తోట వెంకటేశ్వరరావు మాధవ చారి గత్తం నాగేశ్వరరావు షేక్ హుస్సేన్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఘనంగా అలవాల రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో

## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**ఎ కొండూరు, జనవరి 18, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండల కేంద్రంలో విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార



ప్రతినిధి అలవాల రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీశ్రేణులు నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్టిఆర్ 30వ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఆహార భద్రత పక్కా ఇళ్ల నిర్మాణంతో పాఉ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి తెలుగు జాతి తెలుగు ప్రజల ఔన్నత్యాన్ని దశదిశల వ్యాపింపచేసిన తెలుగు జాతి ముద్దుబిడ్డ గొప్ప రాజకీయ దురంధరుడని రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ శాఖల అధ్యక్షులు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్‌చార్జ్‌లు సీనియర్ లీడర్లు సర్పంచ్‌లు పిఎసిఎస్ చైర్మన్‌లు, ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు నాయకులు, ఐటిడిపి నాయకులు టిఎన్‌టియుసి నాయకులు తెలుగు రైతు తెలుగు మహిళ కమిటీ సభ్యులు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొని జెండా ఎగురవేసి ఎన్టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

### శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి క్షేత్ర ప్రథమ వార్షికోత్సవం

**ఎ కొండూరు, జనవరి 18, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు పట్టణంలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి క్షేత్రం ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20న మంగళవారం ఉదయం 9 గంటలకు అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఆలయంలో అఖండ దీపజ్యోతుల హారతి, 21న బుధవారం ఉదయం 9 గంటలకు మూల విరాట్ అయిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి



మరియు పరివార మూర్తులకు పంచామృతాభిషేకం 22 గురువారం ఉదయం 9 గంటలకు దేవతా మూర్తులకు పుష్పార్చన అనంతరం పెనుగొండ నుండి అమ్మవారి పీఠం జంగారెడ్డి గూడెం వాస్తవ్యులు సుగంధం రాంబాబుచే అమ్మవారి చరిత్ర పారాయణం జరుగుతుందని 23 శుక్రవారం ఉదయం 8 గంటలకు శ్రీ ముక్కామల మహాక్షేత్ర శ్రీశ్రీశ్రీ వాసవీ మోక్ష స్థాన మహాశక్తి మహాపీఠాదీశ్వరులు శ్రీశ్రీశ్రీ శ్రీధర్ స్వామి వారిచే శ్రీ విద్యా హోమం జరుగుతుందని దేవాలయ కమిటీ నిర్వహకులు తెలిపారు.

### కిడ్నీ బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

**గంపలగూడెం, జనవరి 17, ప్రభాతవార్త:** గంపలగూడెం మండలం గోసవీడు గ్రామానికి చెందిన ప్రైవేటు ఎలక్ట్రీషియన్ గద్దల రవికి సంఘ సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన రవి గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో



బాధపడుతూ మంచానికి పరిమితమ య్యాడు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడు తున్న రవి కుటుంబానికి ప్రైవేటు ఎలక్ట్రిషన్ యూనియన్ సభ్యులు తాము సేకరించిన నగదును కుటుంబ సభ్యుల కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అసోసియేషన్ తరపున అధ్యక్షులు గోస్ నాగేశ్వరరావు, కార్యదర్శి కుటుంబరావు, కోశాధికారి లోబిశెట్టి శ్రీను, సలహాదారు ఎమ్మెస్, ఉపాధ్యక్షులు మోహన్ బాబు, సహాయ కార్యదర్శి షేక్ రహమతుల్లా, యూనియన్ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక సాయం అందించిన యూనియన్ నాయకులకు రవి కృతజ్ఞతలు తెలిపాడు

## పేదల ఆరాధ్యదైవం ఎన్టీఆర్

### గడ్డి కృష్ణారెడ్డి రోజారాణి దంపతుల ఘన నివాళులు

**ఎ కొండూరు, జనవరి 18, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి అన్న నందమూరి తారకరామారావు 30వ వర్ధంతిని ఎన్టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో తెటేపా సీనియర్ ప్రోత్సహించారని కృష్ణారెడ్డి అన్నారు. అన్న ఎన్టిఆర్ రాష్ట్రంలో 1 కిలో బియ్యం రూ.1పథకం అలాగే కూడు గుడ్డ నీడ కల్పించి సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్లని నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పేద ప్రజల గుండెల్లో ఆరాధన దైవంగా కొలువయ్యారని



నాయకుడు మండల పార్టీ మాజీ అధ్యఓఉడు గడ్డి కృష్ణారెడ్డి, రోజారాణి దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని 1982లో స్థాపించి 83లో కేవలం 9నెలలలోనే అధికార పగ్గాలు చేపట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా భారతదేశ రాజకీయాల్లోనే ఒక విప్లవ కెరటంలా ఉద్భవించి భారతదేశ రాజకీయాలను శాసించి ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని భావించి ప్రధాని పదవిని సైతం వదులుకోవడం గొప్ప రాజకీయ చాణిక్యుడిలా వ్యవహరించి యువతను పార్టీలో కృష్ణారెడ్డి తెలిపారు. గడ్డి కృష్ణారెడ్డి రోజారాణి దంపతులు పార్టీ జెండాను ఆవిష్కరించి అన్న ఎన్టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పారీటన సీనియర్ నాయకుడు రైతు బాంధవుడు స్వర్గీయ గడ్డి సత్య నారాయణరెడ్డి (సత్యంరెడ్డి) సతీమణి గడ్డి రామ తులశమ్మ, టిడిపి అధ్యక్ష కార్యదర్శులు ఒంటేరు రామారావు మాదాసు శ్రీనివాసరావు, దూపగుంట్ల బాబూరావు, తుళ్ళూరు కృష్ణ, టి.వెంకటేశ్వరరావు, పి.చెన్నారావు, కె.బాబు, కె.భాస్కరరావు, ఎం.కుటుంబరావు, చిన్నం అయ్యప్ప, దాసరి నాని, మరి బాబు యాదవ్, కాకర్ల మధు, బెజవాడ చంద్రకాంత్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

**గంపలగూడెం, జనవరి 18, ప్రభాతవార్త:** గంపలగూడెం మండలం పెనుగొలను జిల్లా వివిధ వృత్తుల్లో స్థిరపడిన తోటిమిత్రులను ఒకరినొకరు కలిసి ఆప్యాయంగా



పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహిం చారు. 198283 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు పాఠశాల సమీపంలోని మామిడితోటలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. దేశ విదేశాల్లో యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. ప్రవాసాంధ్రులు వెచ్చా హరిప్రసాద్, నూకల నాగేశ్వరరావు, సవిత ఈ సమావేశ నిర్వహణలో సహకరించారు.

### టిటిడి దేవస్థానంలో సేవ చేసిన గోవింద సేవా సమితి వారికి ఆశీర్వాదం

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 18,ప్రభాతవార్త:** టిటిడిలో ఆదివారం సాయంత్రం ధనుర్మాసం సందర్భంగా స్వామి వార్కి విశేష సేవలందించిన గోవింద సేవా సమితికి సంబంధించిన న్యాయవాదులు పడవల ఏడుకొండలు, విజయకుమార్, ప్రసాద్



తదితరులతో పాటు 50 మంది భక్తులకు ఆలయ సూపరింటెండ్ మల్లిఖార్జునరావు, ఇనస్పెక్టర్ లలితా రమాదేవిలతో పాటు ఆలయ అర్చకులు మురళి, శశి, హేమంత్, ఆనంద్‌లు వేద మంత్రాలతో ఆదివారం ఆశీర్వచనం ఇచ్చారు. ఈ సందర్భంగా వారినందరినీ కండువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వం రావు, రాజు, సీతారామయ్య ,ప్రసాద్‌రెడ్డి, సంజీవరెడ్డి, మహిళా భక్తులు శాంతిశ్రీ, తులసి కిట్టు, సూర్యప్రకాష్ దంపతులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి ఆత్మగౌరవానికి చిరునామా ఎన్టీఆర్

### మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్

**మంగళగిరి, జనవరి 18, ప్రభాతవార్త:** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుజాతి గర్వించదగ్గ మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత సామాజిక పాత్రల ద్వారా కోట్లాది మంది అభిమానుల హృదయాలను గెలుచుకున్నారని గుర్తు చేశారు. సినీ రంగంలో ఎన్టీఆర్ సృష్టించిన విలువలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే రాజకీయ రంగంలోకి



వ్యక్తి అని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ కొనియాడారు. ఆదివారం పెద్దవడ్లపూడి గ్రామంలో అన్న నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి జవ్వాది కిరణ్ చంద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి మహానాయకుడి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు సినిమా రంగంలో నటసార్వభౌముడిగా ఎన్టీఆర్ అనితరసాధ్యమైన కీర్తిని సంపాదించుకున్నారని అన్నారు. పురాణ, పౌరాణిక పాత్రలతో పాటు ప్రవేశించి అతి తక్కువ సమయంలోనే ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకుని ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు, రాష్ట్ర హక్కుల కోసం ఎన్టీఆర్ రాజీలేని పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, అన్నే చంద్రశేఖర్, చిట్టిబొమ్మ వెంకటేశ్వరావు, మొద్దుకూరి రమేష్, వెలగపూడి బ్రహ్మం, కంచర్ల బద్రి, బోయపాటి రమేష్, జాలాది సందీప్, మినుగ వెంకటేష్, కట్టా దుర్గారావు, యేళ్ళ శంకర్, అబ్రహం, కొండపల్లి కిషోర్, షేక్ బాజీ, బొర్రా శ్రీకాంత్, నాగళ్ళ రామకృష్ణ పాల్గొన్నారు

### ఏఎన్‌యు వద్ద మాజీ సీఎం ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి18, ప్రభాతవార్త:** ఉమ్మడి ఏపి మాజీ సీఎం, సినీ నటుడు నందమూరి తారక రామారావుకు ఏఎన్‌యు వద్ద ఆదివారం ఘన నివాళులు అర్పించారు. ఎన్టిఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకుని టిఎన్‌టియుసి, టిఎన్‌ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏఎన్‌యు మెయిన్ గేట్ వద్ద ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు ఎన్టిఆర్ తెలుగు చలనచిత్ర రంగానికి ఎనలేని సేవలందించిన మహనీయుడుగా అభివర్ణించారు.



నటుడుగా తెలుగు సినీరంగానికి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సీఎంగా ఎన్టిఆర్ చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయన్నారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమాన్ని తన జీవితలక్ష్యంగా మలుచుకున్నారని కొనియాడారు. సామాన్యుల జీవితంలో వెలుగులు నింపిన నాయకుడుగా ఎన్టిఆర్ నిలిచారని, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని జాతీయస్థాయిలో నిలబబెట్టిన మహోన్నత వ్యక్తిగా అందరి మన్ననలు పొందారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఎం.సుబ్బారావు, టిఎన్‌టియుసి నాయకులు లావు రాంబాబు, సూపరింటెండెంట్ నేలపాటి నాగేశ్వరరావు, డైలీవేజ్ వర్కర్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ బి.రత్తయ్య, వికాస మాజీ అధ్యక్షుడు మేకా ప్రకాష్, గోపీ, సురేష్, చెన్నారావు, సాంబశివరావు, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు నితీష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ మాజీ సిఎం ఎన్టీఆర్‌కు ఘన నివాళి

**తిరువూరు, జనవరి 18, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టౌన్ పేదల పెన్నిది, యుగపురుషుడు ఎన్టీఆర్‌కు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘన నివాళి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఫ్యాక్టరీ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఏపీ ఆర్గానిక్ సర్టిఫికెట్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ మరియు కూటమి నేతలు తెదేపా నేతలు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేశారు. రూ.2కే కిలో బియ్యం, విప్లవాత్మక సంక్షేమ పథకాలతో పేద ప్రజల మనసులో చిరస్థాయిగా చరిత్ర గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్ నిలిచిపోయారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వివిధ హోదాలో



తెదేపా నాయకులు వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు సీనియర్ నాయకులు వార్డు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### సెమీ ఫైనల్‌కు చేరుకున్న 8జట్లు

**తాడేపల్లి, జనవరి 18,ప్రభాతవార్త :** కెఎల్ విశ్వవిద్యాలయంలో ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ పురుషుల టోర్నమెంట్-2026 ఆదివారం రెండో రోజు క్వార్టర్ ఫైనల్ పూర్తిచేసుకొని సెమీ ఫైనల్‌కు చేరుకుంది. మొదటి, రెండోరోజు మొత్తం 16జట్లు పోటీ పడ్డాయి. వాటిలో ఆదివారానికి 8జట్లు గెలుపొందగా మిగిలిన జట్లు ఇంటిబాట పట్టాయి. క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్న వాటిలో కేరళకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ కాలికట్, ఆర్ఎన్‌టియు భోపాల్ జట్లతో పాటు మరో 6జట్లు సెమీఫైనల్‌కు చేరుకున్నట్లు సౌత్ జోన్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కె.హరికిషోర్ తెలిపారు.

### నెహ్రూనగర్ ఎన్టీఆర్ సెంటర్లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**గుంటూరు విద్య జనవరి 18 ప్రభాతవార్త :** గుంటూరు తూర్పు నియోజకవర్గం నందలి నెహ్రూ నగర్, ఎన్టీఆర్ సెంటర్లో, ఎన్టీఆర్ 30 వ, వర్ధంతి ఘనంగా నిర్వహించడ మైనది. తూర్పు శాసనసభ్యులు నసీర్ అహమ్మద్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, శ్రీ వికాస్ విద్యాసంస్థల అధినేత, దాసరి రాజా మాష్టారు, ఎల్లవుల అశోక్, వేములకొండ శ్రీను, బత్తిన శంకర్, గుడిపల్లి వాణి, నవీన్ ఎర్రగోపు, గణేష్, జనసేన త్రిపుర, పాలవ్ శ్రీను, యద్దల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు నసీర్ మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మ గౌరవానికి నిలువెత్తు నిదర్శనం నందమూరి తారక రామారావు అని కొనియాడారు. పేదలకు ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ప్రదాత ఎన్టీ రామారావు అని అలాంటి మహనీయుని జ్ఞాపకాలు మరువలేనివని పేర్కొన్నారు.

పల్నాడు జిల్లా వార్త





# తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిన ఎన్టీఆర్: చీఫ్‌విప్ జీ.వీ, ఎంపి లావు,డిసిసిబి మక్కెన

## ఎన్టీఆర్ అడుగుజాడల్లో సీఎం చంద్రబాబు పాలన



వినుకొండ,జనవరి18,ప్రభాతవార్త: తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోయిన మహానేత అన్న ఎన్టీఆర్ అని ప్రభుత్వ చీఫ్‌విప్,సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు,నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు,డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు అన్నారు. మాజీ సీఎం స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నరసరావుపేట రోడ్డులోని గంగినేని ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఏర్పాటు చేసిన సభకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తెలుగువారి ఆరాధ్య దైవం,సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘసంస్కర్త అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి ముందుగా టిడిపి నేతలు ఘన నివాళులర్పించారు. అనంతరం చీఫ్‌విప్ జీ.వీ,ఎంపి కృష్ణదేవరాయులు,డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు ప్రసంగించారు. వారు మాట్లాడుతూ పేద ప్రజలకు కూడు,గూడు,దుస్తులు అనే మూడు అవసరాలు తీర్చడమే తన జీవితాశయంగా భావించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన ఎన్టీఆర్ అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు కల్పించి సమితి వ్యవస్థను రద్దు చేస్తూ మండల వ్యవస్థతో పాలనా రంగాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చిన ప్రజా నాయకుడు అన్న ఎన్టీ రామారావు అని చెప్పారు. పక్కా ఇళ్ళ నిర్మాణంతో పేదలకు అండగా నిలవడమే కాక,రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి పేదల ఆకలి తీర్చిన ఘనత ఎన్టీఆర్ దక్కిందన్నారు. ఢిల్లీ పాలకుల చెంత బంధీ అయిన తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని పరిరక్షించి ప్రపంచం ముందు మేము తెలుగు వారమని తలెత్తుకుని తిరిగేలా చేసిన మహనీయుడు అన్న ఎన్టీఆర్ ఈ లోకాన్ని విడిచి 30 సంవత్సరాలు అయినప్పటికీ రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఎన్టీఆర్ భౌతికంగా దూరమైన పేద ప్రజల గుండెల్లో నేటికీ చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. సమాజంలో ప్రజలందరికీ సామాజిక న్యాయం జరిగేందుకు ఆవిర్భవించిన పార్టీ టిడిపి అని అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో సీఎం చంద్రబాబు నాయుడు ఆయన ఆశయాలను కొనసాగిస్తున్నారన్నారు. ఆయన చూపిన మార్గంలో మనమందరం పయనించాలని నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఒక అవకాశమని ప్రజలు వైసిపికి పట్టం కడితే ఐదేళ్ల పాలనలో కక్షలు,దాడులు దోపిడీలు హత్యలతో దుర్మార్గపు పాలన సాగించారన్నారు. పల్నాడు జిల్లాను అరాచకాలకు కేరాఫ్‌గా మార్చారని దుయ్యబట్టారు. నాసిరకం మద్యంతో 35 లక్షల మందిని ఆసుపత్రి పాలు చేసి 32 వేల మంది ప్రాణాలను బలి కొన్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకుంటూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామన్నారు. వినుకొండ నియోజకవర్గం జల్‌జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందించి వినుకొండ పట్టణంలో 210 కోట్లతో పథకం పూర్తి చేసి శాశ్వతంగా త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. తొలుతగా ఆర్టీసీ బస్టాండ్,శివయ్య స్తూపం వద్ద ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలతో ఘన నివాళులర్పించారు. గంగినేని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఎన్టీఆర్ వర్ధంతి సభకు హాజరైన వేలాదిమంది ప్రజలకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిడిసిసిబి ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు,నియోజకవర్గ టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.

## సీపీఐ భారీ ప్రదర్శనకు తరలివెళ్లిన నేతలు



కారంపూడి, జనవరి 18 ప్రభాతవార్త: భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గంలోని సీపీఐ నేతలు ఆదివారం ఖమ్మంలో జరిగే భారీ ప్రదర్శనకు తరలివెళ్లారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కమ్యూనిస్టు పార్టీ తొలి నుంచి పనిచేస్తుందని అన్నారు. అధికారం లేకున్నా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నామని నేతలు అన్నారు. 100 సంవత్సరాలుగా పేదల పక్షాన ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని నియోజకవర్గ కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రదర్శనకు తరలివెళ్లి వారిలో మండల కార్యదర్శి షేక్ సైదా, చినకోటిరెడ్డి, రెంటచింతల మండల కార్యదర్శి రంగనాయకులు, మాచర్ల పట్టణ కార్యదర్శి బాబురావు, గాలెషా తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల సృష్టికర్త నందమూరి తారక రామారావు

కారంపూడి, జనవరి 18 ప్రభాతవార్త: సంక్షేమ పథకాల సృష్టికర్త స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కూటమి నేతలు అన్నారు. కారంపూడి మండలంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి



వేడుకలను ఆదివారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం చివరి నిమిషం వరకు పాటుపడ్డ మహనీయులు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. పేదవాడి ఆకలి తీర్చి వారికి గూడు, గుడ్డ అందించాలనే కాంక్షతో అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. ఆనటి సంక్షేమ పథకాలే నేటి దేశ వ్యాప్తంగా అమలులో ఉన్నాయని చెప్పుకొచ్చారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందికి ఫేషియల్ అటెండెన్స్ తప్పనిసరి

### - సమయపాలనపై కఠిన నిర్ణయాలు

కారంపూడి, జనవరి 18 ప్రభాతవార్త: గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను మరింత పటిష్టంగా తీర్చిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల పనితీరు, సమయపాలనలో పారదర్శకత పెంచడమే లక్ష్యంగా ఫేషియల్ రికగ్నిషన్ ఆధారిత అటెండెన్స్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అధికారులు సమయానికి హాజరు తప్పనిసరి. కొత్త విధానంతో ఇకపై గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులు కచ్చితంగా విధి ప్రారంభ సమయానికి హాజరు కావాల్సి ఉంటుంది. ఆలస్యం చేసే వారిపై ఎలాంటి సడలింపులు ఉండవని కూటమి ప్రభుత్వం స్పష్టం చేసింది. మండలంలో 12 గ్రామ సచివాలయాల్లో వివిధ శాఖల సిబ్బంది పనిచేస్తున్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే ముందుగా సిబ్బంది సమయపాలన కట్టుదిట్టంగా ఉండాలని ఉన్నతాధికారులు అంటున్నారు. ఇప్పటివరకు సచివాలయాలకు కొన్ని శాఖల సిబ్బంది డుమ్మా కొట్టినా, వచ్చి తమ సొంత పనులపై వెళ్లినా అధికారులు చూసీ చూడనట్లు ఉండేవాళ్లు ఇకపై ఆ పరిస్థితి లేకుండా సమయానికి విధులకు హాజరుకాని ఉద్యోగులపై ఆ రోజు వేతనంలో కోత విధించనున్నట్లు ప్రభుత్వం నిర్ణయించింది.



ఇప్పటివరకు బయోమెట్రిక్ విధానంలో కనిపించిన లోపాలను తొలగించి, అక్రమ హాజరు, ప్రతినిధుల ద్వారా అటెండెన్స్ వంటి అంశాలకు చెక్ పెట్టేందుకు ఈ ఫేషియల్ అటెండెన్స్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలుస్తుంది. సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, ఫేషియల్ అటెండెన్స్ ద్వారా ఉద్యోగుల హాజరు నేరుగా సర్వర్‌కు అనుసంధానమవుతుంది. దీనివల్ల మానవ జోక్యానికి అవకాశం తగ్గుతుంది. హాజరు వివరాలు రియల్‌టైంలో నమోదవుతాయి. పైస్థాయి అధికారులు సులువుగా పర్యవేక్షించగలుగుతారు అని అధికారులు తెలుపుతున్నారు. సచివాలయ వ్యవస్థ బలోపేతమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఈ సంస్కరణ ద్వారా సచివాలయాల పనితీరును మెరుగుపరచనుంది. ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడం ఉద్యోగుల్లో బాధ్యత భావాన్ని పెంపొందించడం ప్రధాన లక్ష్యాలుగా ప్రభుత్వం భావిస్తోంది. ప్రజలకు మెరుగైన సేవల దిశగా గ్రామ, వార్డు సచివాలయాలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య కీలకమైన వారధిగా పనిచేస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రజాసేవల నాణ్యతను మరింత మెరుగు పరుస్తుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. కఠినమైన సమయపాలనతో సచివాలయ వ్యవస్థలో శిస్తు పెరిగి, పాలన మరింత సమర్థవంతంగా మారుతుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

## తరాలు మారినా తరగని వెలుగు ఎన్టీఆర్

విజయపురిసౌత్, జనవరి 18 ప్రభాతవార్త: సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు. ఆ దేవుళ్ల సేవలో తరించడమే మానవ జన్మకు సార్థకత అని ఆచరించిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని స్థానిక మాల



సంఘ అధ్యక్షుడు బొబ్బిలి చంద్రశేఖర్ అన్నారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్‌లోని తెలుగుదేశం జెండా దిమ్మె వద్ద ఆయన చిత్రపటానికి కూటమి నేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదవాడి కన్నీరు తుడవని చదువు వ్యర్థం, ఆకలి తీర్చని రాజకీయం అనర్థం. ఆకలి లేని సమాజమే అసలైన రామరాజ్యం అని నమ్మి దానికి తగ్గట్లుగా పాలన చేసి పేదల జీవితాలను మార్చేశారన్నారు. తెలుగు జాతి కీర్తిని దశదిశలా వ్యాపింపజేసి, తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా ఎన్టీఆర్ నిలిచారన్నారు. కార్యక్రమంలో విజయపురిసౌత్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, మత్స్యకారుల వైస్ ప్రెసిడెంట్ ఎరిపల్లి నరసింహులు, ఎస్ఎంసీ ఛైర్మన్ పాత్లవత్ రాంచంద్‌నాయక్, సీనియర్ నాయకులు ఆడెపు కోటయ్య, షరీఫ్, అన్వర్, ఖాసీం, బాలస్వామి, మస్తాన్, శ్రీను, యేసు, చిట్టి, బాష, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## విజయపురిసౌత్‌లో వార్త క్యాలెండర్ ఆవిష్కరణ

విజయపురిసౌత్, జనవరి 18 ప్రభాతవార్త: వార్త తెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. స్థానిక తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, మత్స్యకారుల వైస్ ప్రెసిడెంట్ ఎరిపల్లి నరసింహులు, స్థానిక మాల సంఘ అధ్యక్షుడు



బొబ్బిలి చంద్రశేఖర్, ఎస్ఎంసీ ఛైర్మన్ పాత్లవత్ రాంచంద్ నాయక్ చేతుల మీదుగా వార్త క్యాలెండర్‌ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలు సమాజహితం కోసం పనిచేయాలని, నిష్పక్షపాత వార్తలతో ప్రజలకు చేరువ కావాలని ఆకాంక్షించారు. వార్త పత్రిక యాజమాన్యానికి, సిబ్బందిరు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఆడెపు కోటయ్య, ఖాసీ, బాలస్వామి, బాష, చిట్టి, మస్తాన్, శ్రీను, షరీఫ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత

నూజెండ్ల,జనవరి18,ప్రభాతవార్త: పార్డ్ (పారా అసోసియేషన్‌ఫర్ రూరల్ డెవలప్‌మెంట్) ఆధ్వర్యంలో మండలంలోని కొత్త జడ్డావారి పాలెం గ్రామంలో గత 10 రోజులుగా నిర్వహించిన గ్రామీణ క్రికెట్ ఆటల పోటీలు ఘనంగా ముగిశాయి. మొత్తం 38 జట్లు పాల్గొని హోరాహోరీగా తలపడ్డాయి. కాగా ఈదర జట్టు మొదటి ప్రైజ్‌ను 50116 పర్సన్ వేత చెన్ను రమేష్ ఐనవోలు స్పాన్సర్ చేయగా,రెండో బహుమతి కొత్త జడ్డావారిపాలెం 30116,మూడో బహుమతిని వెంగయ





పాలెం 20116 రూపాయలు బహుమతులను పార్డ్ స్పాన్సర్ చేశారు. ఈ బహుమతులను ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు,డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు,ఆంధ్రప్రదేశ్ వెటర్నరీ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ పారా వెంకట లక్ష్మయ్యలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వినుకొండ మార్కెట్ ఛైర్మన్ మురళీకృష్ణయాదవ్, నూజెండ్ల సొసైటీ చైర్‌పర్సన్ బచ్చు అంజిరెడ్డి, గ్రామ సర్పంచ్ గోగులపాటి పున్నారావు,టిడిపి నాయకులు లగడపాటి వెంకటరావు, గంగినేని రాధాకృష్ణమూర్తి,జడ్డా రామయ్య,జంపాల నాగేశ్వరరావు,లగడపాటి చిన్న,పారా రామాంజి,విశ్వహిందూ పరిషత్ పల్నాడు జిల్లా అధ్యక్షులు భాగవతుల రవికుమార్, చెన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్యమే పంటలకు రక్ష: ఎమ్మెల్యే 'జూలకంటి'

వెల్దుర్తి, జనవరి 18 ప్రభాతవార్త: పశువుల ఆరోగ్యమే పంటలకు శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఈ నెల 19 నుంచి 31 వరకు జరగనున్న ఉచిత పశుఆరోగ్య శిబిరాలకు సంబంధించిన గోడ ప్రతులను ఎమ్మెల్యే




ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరు రకాల వైద్యసేవలు ఈ పశువైద్య శిబిరాల్లో ఉచితంగా వైద్యులు అందిస్తారని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, టీడీపీ నాయకులు కళ్లం రామాంజిరెడ్డి, కుర్రి శివారెడ్డి, వజ్రంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 'వార్త' దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

గురజాల, జనవరి 18 ప్రభాతవార్త : గురజాల పట్టణంలో ఆదివారం వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గాంధీబొమ్మ సెంటర్‌లో గురజాల మండల వార్త



పాత్రికేయుడు యేచూరి మణిదీప్ ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన గురజాల నియోజకవర్గ ఇన్‌చార్జి కటకం అంకారావు, గురజాల మండల అర్యవైశ్య సంఘ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పిచ్చయ్య గుప్తా, పట్టణ మాజీ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ యేచూరి శ్రీనివాసరావులు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల పక్షాన పోరాడే సుధీర్ఘ కాల పత్రిక వార్తా పత్రిక అని, నిరంతరం ప్రజలకు జరిగే అన్యాయాన్ని విశ్లేషించే రూపకర్తలో వార్తా ప్రతిక ప్రథమంగా ఉంటుందన్నారు. మాజీ ఎంపీటీసీలు శరమాల హనుమంతురావు, పంతంగి నాగేశ్వరరావు, టీడీపీ నేతలు బరిశెట్టి ఫణికుమార్, ప్రభాకరరావు, అక్కేశ్వరరావు, కటకం అంజి, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు సొలసా కిషోర్, ప్రింట్ మీడియా అధ్యక్షుడు నాగుల్‌మీరా, సీనియర్ పాత్రికేయులు సుబ్రహ్మణ్యం, జక్కా రవి, కేతిరెడ్డి బాలకృష్ణారెడ్డి, రెంటాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో నిద్రిస్తున్న వ్యక్తిపై గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో దాడి

వినుకొండ,జనవరి18,ప్రభాతవార్త: ఇంట్లో నిద్రిస్తున్న వ్యక్తిపై గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. సంఘటన వివరాలు మేరకు స్థానిక డిగ్రీ కళాశాల సమీపంలోని పద్మావతినగర్ లో నివాసం ఉంటున్న ఉలవలపూడి రవికిరణ్ ఇంట్లో నిద్రిస్తుండగా ఆదివారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు దిండుతో తన ముక్కుపై నొక్కిపట్టి మేడపై కత్తితో దాడికి పాల్పడ్డారు. వెంటనే పెద్దగా కేకలు వ్యయడంతో వారు పారిపోయినట్లు రవి తెలిపాడు. గాయపడిన తనను భార్య శైలజ 108వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. తనుకు ఎవరితోనూ ఎటువంటి వివాదాలు లేవని బాధితుడు రవి చెప్పారు. విషయం తెలుసుకున్న పోలీసులు ప్రభుత్వాసుపత్రికి చేరుకొని ఘటన వివరాలు అడిగి తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## ఎన్టీఆర్ అంటే వ్యక్తి కాదు సమూహ శక్తి: 'ఆర్తిమల్ల'

పెదకూరపాడు, జనవరి 18, ప్రభాతవార్త: కచేరి సెంటర్లో ఎన్టీఆర్ 30 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. టిడిపి సీనియర్ నాయకులు ఆర్తి మల్ల రమేష్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు సమూహ శక్తి అని అన్నారు. ఆయన అడుగుజాడల్లోనే ప్రజా సేవ చేస్తూ సీఎం చంద్రబాబు, మంత్రి



లోకేశ్ ముందుకు సాగుతున్నారని అన్నారు. ఎంతోమందికి రాజకీయ జీవితం కల్పించిన మహానేత ఎన్టీఆర్ అని తెలిపారు. అనంతరం అభిమానులకు పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బ్రహ్మయ్య, భాష్యం ఆంజనేయులు, రాంగోపాల్రావు, గంగినేని లీలావతి, వడ్లమూడి అప్పారావు,ముంతాజ్, గల్లా బాబురావు, అజుముల్లా, గల్లా శివ, కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఆపరేషన్ అనంతరం గర్భిణి మృతి

### - మూడు ఆసుపత్రులకు రిఫర్ చేయడమే ప్రధాన కారణం?!

కారంపూడి, జనవరి 18 ప్రభాతవార్త: మండల పరిధిలోని నరమాలపాడు గ్రామంలో చోటు చేసుకున్న విషాద ఘటన జిల్లా వ్యాప్తంగా కలకలం రేపుతోంది. యానాది సంఘానికి చెందిన గర్భిణీకి స్థానికంగా సరైన వైద్యం అందకపోవడం వల్ల ఆమె ప్రాణాలు కోల్పోయిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీని కారంపూడి పీహెచ్‌సీకి తీసుకెళ్లగా అక్కడ సరైన వైద్య సదుపాయాలు లేవనీ వేరే ఆసుపత్రికి వెళ్లాలని ఉచిత సలహా చూపుతూ 108 వాహనంలో మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అక్కడ కూడా చికిత్స చేయకుండా నరసరావుపేటకు పంపించగా, అక్కడి నుంచి మళ్లీ గుంటూరు జీజీహెచ్‌కు రిఫర్ చేయడం పట్ల గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




**ఆసుపత్రుల చుట్టూ తిప్పుడే ప్రాణాంతకం?**

ఒకే గర్భిణీని మూడు ఆసుపత్రుల మధ్య తిప్పడం వల్ల కీలక సమయం వృథా అయ్యిందని బంధువులు ఆరోపిస్తున్నారు. చివరకు గుంటూరు జీజీహెచ్‌లో ఆపరేషన్ చేసినా, ఆపరేషన్ అనంతరం అరగంటలోనే తీవ్ర బ్లీడింగ్, ఫిట్స్ రావడంతో గర్భిణీ మృతి చెందినట్లు తెలిపారు. డాక్టర్లు ఆపరేషన్ సక్సెస్ అయ్యిందని చెప్పినా, కొద్దిసేపటికే గర్భిణీ మృతి చెందడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆపరేషన్ సమయంలో నిర్లక్ష్యం జరిగిందా? లేదా బ్లీడింగ్‌ను నియంత్రించడంలో వైఫల్యం జరిగిందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**పండంటి బిడ్డకు జన్మనిచ్చి తల్లి మృతి**

పండంటి బిడ్డకు జన్మనిచ్చిన ఆనందంలో ఉన్న కుటుంబానికి, కొన్ని నిమిషాల్లోనే తల్లి మృతి శోకం మిగిల్చింది. తల్లిని కనీసం చూసే అవకాశం కూడా లేని ఆ పసికందును చూసి అక్కడున్న వారు కన్నీళ్లు పెట్టుకున్నారు. గ్రామం మొత్తం విషాదఛాయల్లో మునిగిపోయింది.

**డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

ఈ ఘటనకు ప్రధాన కారణం కారంపూడి పీహెచ్‌సీ డాక్టర్ల నిర్లక్ష్యమేనని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గర్భిణులకు కనీస సదుపాయాలు లేకుండా రిఫరల్స్ పేరిట ఆసుపత్రుల మధ్య తిప్పడం వల్లే ఈ దారుణం జరిగిందని పేర్కొంటూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కారంపూడి మండలంలోని ఆరోగ్య వ్యవస్థపై పూర్తిస్థాయి విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, బంధువులు కోరుతున్నారు. గర్భిణీ మహిళ మృతిపై కారంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రమ్యను వివరణ కోరడానికి ప్రయత్నించగా ఆమె అందుబాటులో లేరు.

## 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి

నరసరావుపేట,జనవరి 18 ప్రభాతవార్త ::నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టంపిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆదివారం తెలిపారు.కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరు కావాలని ఆదేశించారు. కార్యమ్రంలో అర్జీదారులు తమ వివరాలతో పాటు వారి సమస్యకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. అర్జీదారులు గతంలో ఇచ్చి అర్జీలకు సంబంధించిన స్లిప్ లు తీసుకు రావాలని సూచించారు. సమస్యపరిష్కారమైతే ఫోన్ కి సందేశం వస్తుందని అర్జీదారులు గమనించాలని కోరారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను రిజిస్టర్ పోస్ట్ ద్వారా సంబంధిత చిరునామాకు పంపిస్తున్నామని చెప్పారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలని రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదు తీసుకురావాలన్నారు. జిల్లా కలెక్టరేట్ తో పాటు అన్ని మండల కార్యాలయాలు,మున్సిపల్ కార్యాలయాలలో పీజీఆర్ఎస్ జరుగుతుందని ప్రజలు తమ సమీప కేంద్రాల్లో ఫిర్యాదు చేయవచ్చన్నారు.జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి...అర్జీదారులు కలెక్టరేట్‌కు రాకుండానే తమ సమస్యలను నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన 1100 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించ వచ్చునని కలెక్టర్ సూచించారు. గతంలో ఇచ్చిన అర్జీల పరిస్థితి తెలుసుకోవడానికి కూడా 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు.అలాగే meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా అర్జీలను సమర్పించవచ్చునని సూచించారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు సత్వర పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్...రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. పల్నాడు జిల్లా లోని ఆర్డీఓలు, తహశీల్దార్లు కలెక్టరేట్‌లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు హాజరై వినతులను స్వీకరిస్తారని తెలిపారు.ఆర్డీఓ, తహశీల్దార్ కార్యాలయాలలో దరఖాస్తులు స్వీకరించేందుకు సంబంధిత ఏఓ, డీటీ లు అందుబాటులో ఉంటారని తెలిపారు.తహశీల్దార్ కార్యాలయాలలో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు మండల సర్వేయర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు తమకు సంబంధించిన అన్ని రికార్డులతో తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. భూసంబంధిత సమస్యలు, రెవెన్యూ సమస్యలను ఈ రెవెన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



## రాజకీయాల్లో సమున్నత మార్పులు తీసుకువద్దాం

నరసరావుపేట, జనవరి 18 ప్రభాతవార్త : రాజకీయాలలో సమున్నతమైన మార్పుకు, స్నేహపూర్వకమైన రాజకీయాలు చేయడానికి దమ్ము, ధైర్యం కావాలని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో శాంతియుత వాతావరణం నెలకొల్పటమే పల్నాటిపౌరుషమని పేర్కొన్నారు. నరసరావుపేటలోని కాసు స్వగృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాసు మహేష్ మాట్లాడారు. రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కేస్తూ, ప్రశ్నిస్తే కేసులుపెట్టడం, అడిగితే దాడులుచేస్తూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని విమర్శించారు. అవకాశవాద రాజకీయాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలువెత్తు నిదర్శనమని, ఎన్నికలకు ముందు చెప్పిన పథకాలను అమలు చేయడంలో పూర్తిగా కూటమి విఫలమయిందని చెప్పారు. కళకళలాడాల్సిన సంక్రాంతి ఈ సంవత్సరం విలవిలలాడిందని అందుకు కారణం గత సంవత్సరంపండించిన పంటకు గిట్టుబాటు ధరలేకపోవడం, ఈ సంవత్సరం నష్టపోయిన రైతులకుప్రభుత్వం ఆదుకోక పోవటమే కారణమన్నారు. కలుషిత నీళ్ల తాగి పిడుగురాళ్లలో ఐదుగురు, దాచేపల్లిలో ఇద్దరు చనిపోవటం దారుణమన్నారు. ప్రభుత్వం ద్వారా వారికిఅందాల్సిన సహాయ సహకారాలు ఇంతవరకు ఎందుకు అందించలేకపోయారని ఎమ్మెల్యేని ప్రశ్నించారు. పిన్నెల్లి గ్రామంలో వైసీపీ సానుభూతిపరుడు సాల్మన్ హత్య చేసి అతనిపై కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. సాల్మన్ అంత్యక్రియలకు వెళితే ఆధార్ కార్డు అడిగారని, అంత్యక్రియలకు వెళ్లిన వారికి ఆధార్ కార్డులు చూపించాలని అడగటం కూటమి ప్రభుత్వ చేతలకు పరకాష్ట అన్నారు. గురజాల నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో కొత్త పథకం ఏమైనా తెచ్చారా అన్నారు. కక్ష రాజకీయాలకు ఇప్పటికైనా ఆపాలన్నారు. నియోజకవర్గంలోని హత్యలు, హింస, నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించేందుకు తాను ఎప్పుడు సిద్ధమేనని ఎప్పుడు పిలిస్తే అప్పుడు వస్తానని సవాల్ చేశారు. సవాళ్లకు ప్రతి సవాళ్లు, హింసకు హింస, కక్షపూరిత రాజకీయాలు ఇంకెంతకాలం చేస్తారన్నారు. నియోజకవర్గంలో శాంతియుతంగా తీసుకువచ్చేందుకు రాజకీయాలలో సమూలమైన మార్పు తీసుకువచ్చేందుకు నాంది పలకాలని కాసు మహేష్ రెడ్డి పిలుపునిచ్చారు.



## కోడెల శివప్రసాదరావు స్టేడియం ను సందర్శించిన జనసేన నాయకులు

రొంపిచర్ల,జనవరి 18 ప్రభాతవార్త:: జనసేన పార్టీ నాయకులు ఆదివారం సత్తెనపల్లి రోడ్ లోని స్టేడియంను సందర్శించారు. నాయకులు షేక్ అర్ఫుఫ్ ఈ సందర్భంగా మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలోని నైపుణ్యం గల యువతను ప్రోత్సహించాలన్న లక్ష యంతో నరసరావుపేటలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు పేరుతో క్రీడా ప్రాంగణాన్ని నిర్మించారన్నారు. డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు ఉన్నంతకాలం స్టేడియంలో క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతులను దశలవారీగా నెలకొల్పుతూ వచ్చారని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్టేడియం పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన కూడా క్రీడా ప్రాంగణం అభివృద్ధికి నోచుకోవడం లేదు. స్టేడియంలో ఎటు చూసిన వసతుల లేమితో దర్శనమిస్తుంది. స్టేడియం ఇన్చార్జి నిర్వహణ, అధికార పార్టీ నాయకుల పర్యవేక్షణ లోపంతో స్టేడియం పరిస్థితి అధ్వాన్నంగా తయారైంని పేర్కొన్నారు. ఉచితంగా క్రికెట్ ప్రాక్టీస్ చేసుకోవటానికి, క్రొత్తగా నేర్చుకునేందుకు ఏర్పాటుచేసిన నెట్ ను స్టేడియం సిబ్బంది అర్ధంతరంగా తొలగించారని విమర్శించారు. స్టేడియంలో బాస్కెట్బాల్ కోర్టు ఉన్నా కూడా కోచ్ లేకపోవడంతో గత మూడు సంవత్సరాల నుంచి బాస్కెట్బాల్ ఆడుతున్న క్రీడాకారులకు ఎటువంటి జిల్లాస్థాయి పోటీలకు కూడా నోచుకోలేకపోతున్నారని తెలిపారు. ప్రతిరోజు స్టేడియంలో ఉదయం, సాయంత్రం కొన్ని వందల మంది వాకింగ్ చేస్తూ ఉంటారు. కనీసం తాగేందుకు మంచినీళ్ల సౌకర్యం కూడా కల్పించ లేదన్నారు.స్టేడియంలో పారిశుధ్యం అద్వాన్నంగా ఉంది. స్విమ్మింగ్ పూల్ గత కొన్ని నెలలుగా పూర్తిగా నిరుపయోగముగా పడి ఉందని పేర్కొన్నారు. అంతే కాకుండా స్టేడియం వెలుపల తాత్కాలిక షాపులు వేసుకొని ఆక్రమణలు చేసుకుంటున్నారని , స్టేడియం వాచ్ మెన్స్ సరిగా లేకపోవడంతో రాత్రిపూట అసాంఘీకకార్యక్రమాకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం క్రీడా స్టేడియంలో క్రీడాకారులకు అవసరమైన వసతులను, అన్ని క్రీడలకు సంబంధించిన కోచ్ లను ఏర్పాటు చేయాలని, వాచ్మెన్లను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్అద్రుఫ్,ఆర్. కె.యాదవ్,కిష్టంశెట్టిఏడుకొండలు ,వెంకటేశ్వర్లు ,గురజాలవాసు ,బాషా ,హనుమంతరావు ,పి పార్ధసారధి , అంబటి రేణుక ,జడా శ్రావణి మొదలగు వారు పాల్గొన్నారు.



## గోగులపాడు లో 190 మందికి వైద్య పరీక్షలు

రొంపిచర్ల,జనవరి 18 ప్రభాతవార్త::పద్మశ్రీ డాక్టర్ స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా రొంపిచర్ల మండలం గోగులపాడు గ్రామంలో విజేత హాస్పిటల్, గుంటూరు వారి సహకారంతో అల్లూరి ప్రైవేట్ హెల్త్ కేర్ సర్వీసెస్



వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంనిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ కనుమూరు సుధాకర్ (కార్డియాలజిస్ట్), డా. జొన్నలగడ్డ నిహారిక (నెఫ్రాలజిస్ట్), డా.బిబాలకాశి(గ్యాస్ఎంట్రాలజిస్ట్) లు వైద్య సేవలు అందించారు. గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 190 మందికిపైగా వైద్య పరీక్షలు, సేవలు వినియోగించుకున్నారు. అందరికీ ప్రాథమిక పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తి శి హెల్త్ కేర్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ అల్లూరి సుధాకర్ బాబు , స్టాఫ్, గ్రామ ప్రెసిడెంట్ అల్లూరి కోటేశ్వరరావు గ్రామ సర్పంచ్ లింగా వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### చీమలదిన్నె మహర్షి పై దాడి చేసిన వారిని శిక్షించాలి

సత్తెనపల్లి, జనవరి 18, ప్రభాతవార్త: ప్రకాశం జిల్లా , పామూరు మండలం ,బొట్ల గూడూరు గ్రామానికి నివాసి , రజకకులానికి చెందిన చీమలదిన్నెమహర్షి అనే యువకుడిని అగ్రవర్ణాల వారు రాష్ డ్రైవింగ్ చేసాడనే కారణంతో స్థంబానికి కట్టేసి కొట్టడం దారుణమని తెలుగుదేశం పార్టీ అధికారం లోనికి వచ్చిన తరువాత రాష్ట్రం లోని ఎస్ .సి ,ఎస్ .టి , బి.సి., మైనార్టీ వర్గాలపై దాడులు ఎక్కువైనాయని ఇటీవల పల్నాడు జిల్లా ,గురజాల నియోజకవర్గ ,పిన్నెల్లి గ్రామ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మంద సాల్మన్ ను టి .డి .పి గుండాలు అతి దారుణంగా హత్య చేసారని ,సంక్రాంతి పండుగ సందర్భంగా జరిగిన కోడి పందేల శిబిరం వద్ద కూలి పనికి వెళ్లిన మొవ్వ మండలం , అయ్యంకి గ్రామానికి చెందిన 11 మంది ఎస్ .సి , బి .సి కులాలకు చెందిన యువకులపై అధికార పార్టీ వారు దొంగతనం కేసు మోపి యువకుల్ని బట్టలు ఊడదీసి , తాళ్లతో చేతులు, కాళ్ళు కట్టేసి 11 మందిని అధికార పార్టీ వాళ్ళు విపరీతంగా కొట్టి అవమానించారని , మనం ప్రజాస్వామ్య దేశంలో వున్నామా లేక రాజరక పాలనలో ఉన్నామో అర్ధం కావటం లేదని ,ఈ దాడులను అధికార పార్టీ వాళ్ళు మానుకోవాలని బి .సి రక్షణ చట్టాన్ని వెంటనే అమలులోకి తేవాలని కోరుతున్నాను.

# పల్నాడు జిల్లా వార్త



## ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి: ఎమ్మెల్యే అరవింద్ బాబు

నరసరావుపేట, జనవరి18 ప్రభాతవార్త : : బడుగు, బలహీన, మధ్యతరగతి వర్గాల అభ్యున్నతే లక్ష యంగా ఎన్టీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, అన్న ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించడం ఆయనకు నిజమైన నివాళి అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలోని పలు వార్డులలో ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, టిడిపి జిల్లా అధ్యక్షులు జాన్ సైదా, టిడిపి శ్రేణులతో కలిసి ర్యాలీగా స్థానిక గుంటూరు రోడ్డులోని టీడీపి కార్యాలయం, పల్నాటి రోడ్డులోని పాత గవర్నమెంట్ హాస్పటల్, మదర్ తెరిసా హాస్పిటల్, స్థానిక పాత చెక్ పోస్ట్, ఎన్జీవో కాలనీ, ప్రకాష్ నగర్ రిజిస్టర్ కార్యాలయం, 60 అడుగుల రోడ్డు, వినుకొండ రోడ్ లోని నవయుగ రెస్టారెంట్, ఆర్టీసీ బస్టాండ్, లింగంగుంట్ల గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక 23, 24 వార్డులో రక్త దాన శిభిరం ప్రారంభించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ సినిమా రంగంలో అపూర్వమైన కీర్తి సంపాదించిన ఎన్టీఆర్ రాజకీయ రంగంలోకి వచ్చి కేవలం తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా నిలబెట్టారని గుర్తుచేశారు. అన్నపూర్ణ పథకం, మండల వ్యవస్థ, వృద్దులకు ప్రతి నెలా ఫెన్షన్, తిరుమల తిరుపతిలో భక్తులకు నిత్య అన్నదానం పథకం, మహిళలకు ఆస్తి హక్కులు వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చిన మహా నాయకుడిగా ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, వేములపల్లి నరసయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మీరా వలి, మన్నాన్ షరీఫ్, గట్టుపల్లి సత్యనారాయణ, బండారుపల్లి విశ్వేశ్వరరావు, వాసిరెడ్డి రవి, గంగుల పెద్దిరెడ్డి, మడకా శివ ప్రసాద్, , పోకా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## మహాంకాళి ఆలయంలో చండీ హోమాలు

నరసరావుపేట టౌన్, జనవరి 18 ప్రభాతవార్త::మండలంలోని ఇసప్పాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం మోని అమావాస్య పూజలు నిర్వహించారు. ఆలయంలో అమావాస్య సందర్భంగా భక్తులు ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ఆదివారం అమావాస్య కలిసి రావడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. అమ్మవారిని దర్శించుకున్న తరువాత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు రిత్వికుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా చండీ హోమాలు చేపట్టారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించినట్లు ఈవో నలబోతు మాధవి దేవి తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సౌకర్యాలు కల్పించినట్లు వారు వివరించారు.



## గ్రామాల్లో ఎన్టీఆర్ వర్ధంతి

నరసరావుపేట, జనవరి 18 ప్రభాతవార్త :: మండలంలోని పలు గ్రామాలలో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమాన్ని నాయకులు నిర్వహించారు. ఆదివారం రావిపాడు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య నాయకత్వంలో పూలమాలవేసి నివాళులు తెలిపారు.కార్యక్రమానికి లింగంగుంట్ల వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు కన్యధార రాజు అధ్యక్షత వహించారు. నాయకులు బ్రహ్మయ్య మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనం ఎన్టీఆర్ అన్నారు. ఆడబిడ్డలకు ఆస్తిలో సగం వాటా హక్కు కల్పించిన గొప్ప మనసున్న నాయకుడు అన్నారు. రెండు రూపాయలకే కేజీ బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చాడు అని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా రాజకీయాలను నడిపి ఆదర్శంగా నిలిచారన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళని నినాదాన్ని ఆచరణలో చూపిన మహా మనిషి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన రాష్ట్రంలో ఎన్టీఆర్ ఆశయాల సాధన దిశగా జరుగుతుందని పేర్కొన్నారు. శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం వేగంగా జరుగుతుందని నాయకులు కొల్లి బ్రహ్మయ్య వివరించారు. కార్యక్రమంలో వారి వెంట పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్‌కు ఘననివాళి

సత్తెనపల్లి, జనవరి 18,ప్రభాతవార్త: సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్)కు టీడీపీ కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దరువు నాగేశ్వరావు, ఎలినేటి రామస్వామి, సరికొండ వెంకటేశ్వరరాజు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ మాట్లాడారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన మహానేతగా ఎన్టీఆర్‌ను కొనియాడారు. పార్టీని బలోపేతం చేస్తూ ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవలో ముందుండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. కారణజన్ముడు, చలనచిత్ర రంగంలో, రాజకీయ రంగంలో, రారాజు గా వెలుగొందిన, కథానాయకుడు, ప్రజా నాయకుడు, యుగపురుషుడు, మనందరి ఆరాధ్య దైవం, అన్న నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన పార్టీ నాయకులు,





## ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించిన టీడీపీ కార్యకర్తలు, దరువు నాగేశ్వరావు, ఎలినేటి రామస్వామి, సరికొండ వెంకటేశ్వరరాజు.

సత్తెనపల్లి,జనవరి 18, ప్రభాతవార్త : సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్)కు టీడీపీ కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దరువు నాగేశ్వరావు, ఎలినేటి రామస్వామి, సరికొండ




వెంకటేశ్వరరాజు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ మాట్లాడారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన మహానేతగా ఎన్టీఆర్‌ను కొనియాడారు. పార్టీని బలోపేతం చేస్తూ ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవలో ముందుండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల ఖ్యాతిని నలుమూలలా చాటిన ఎన్టీఆర్: టీడీపీ నేతలు

గురజాల, జనవరి 18 ప్రభాతవార్త : తెలుగు ప్రజల ఖ్యాతిని నలుమూలలకు చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని టీడీపీ నేతలు కొనియాడారు. ఆదివారం గురజాల పట్టణంలో టీడీపీ వ్యవస్థాపకుడు, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. నియోజక వర్గంలో 2019-2024లో వైసీపీ ఏం చేసిందని ప్రశ్నించారు. ప్రజల వద్దకు వెళ్లి ఏమి జరుగుతుంది.. గతంలో ఏమి జరిగిందో ప్రతి కార్యకర్త తెలియజేయాలన్నారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ చైర్మన్ పులుకూరి కాంతారావు, మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, నేతలు నేలవల్లి బొల్లయ్య, అడపా శ్రీనివాసరావు, కటకం అంకారావు, పోటు నాగేశ్వరరావు, ఎం లక్ష్మీనారాయణ, శరమాల హనుమంతురావు, పిచ్చయ్యగుప్తా, గనిపల్లి శ్యాంసుందర్, నల్లా లక్ష్మయ్య, యెనుముల మల్లారెడ్డి, వీరనారాయణ, బత్తుల మల్లారెడ్డి, చలవాది నారాయణ, ఐనాల నాగయ్య, జానకిరామ్, నాగమల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆనిగ్రేస్ వృద్ధాశ్రమంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు తన్నేటి పున్నయ్య ఆధ్వర్యాన ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించారు. అనంతరం వృద్ధులకు అన్నదానం జరిపారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల వెంకటేశ్వర్లు, చాగంటి బ్రహ్మయ్య, సుబ్రహ్మణ్యం, ఎస్కె నాగుల్ షరీఫ్, బండి నాగేశ్వరరావు, దాసరి వెంకటేశ్వర్లు, తవిటి రమేష్, జవ్వాజి వెంకటేశ్వర్లు, ఆశ్రమ నిర్వాహకుడు సీహెచ్ యేసయ్య తదితరులు పాల్గొన్నారు.







## మహేంద్ర (మేదరి) సంఘం క్యాలెండరు ఆవిష్కరణ



మాచర్ల, జనవరి 18 ప్రభాతవార్త: 2026 నూతన సంవత్సర మహేంద్ర మేదరి సంఘం క్యాలెండరు ఆవిష్కరణ పట్టణంలోని చెన్నకేశవనగర్‌లోని రామాలయంలో ఆదివారం జరిగింది. సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు జొరిగె శ్రీనివాసరావు తెలిపారు. కూటమి ప్రభుత్వం మహేంద్ర మేదర సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు సూదేపల్లి ఉమామహేశ్వరరావు, తమ్మినేని రమణయ్య, నన్నూరి వెంకటేశ్వర్లు, చెన్నకేశవరావు, పిన్నంశెట్టి రాజీవ్‌గాంధీ, జొరిగె నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమిషన్ మెంబర్‌గా మేకల దాసు అభినందించిన సీనియర్ నేత 'యాగంటి'

మాచర్ల, జనవరి 18 ప్రభాతవార్త: 2019లో టీడీపీ అధికారం కోల్పోయిన తర్వాత వైసీపీ పార్టీ అరాచకాలు భరించలేక ఆత్మకూరు గ్రామం నుంచి జంగమేశ్వరపాడుకు చాలా కుటుంబాలు తరలివెళ్లి తలదాచుకున్నాయని, అటువంటి వారికి అండగా నిలిచి మేకల దాసు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వారికి భరోసా ఇచ్చేలా కృషి చేశారని యాగంటి మల్లికార్జునరావు అన్నారు. ఎస్సీ కమిషన్ మెంబర్‌గా బాధ్యతలు చేపట్టనున్న మేకల దాసును ఆయన తన కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా మేకల దాసు మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబుకు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తిక్కా కొండలు, దుర్బాకుల ప్రసాదరావు, బొట్టు కోటేశ్వరరావు, బ్రహ్మయ్య, నారయ్య, పిన్నంశెట్టి కృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.



## ప్రపంచం గర్వించదగ్గ ఎన్టీఆర్...'

మాచర్ల, జనవరి 18 ప్రభాతవార్త: ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా స్థానిక పార్కు సెంటర్లో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.





పార్టీ శ్రేణుల మధ్య ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో నూతన సంస్కరణలపై చెరగని ముద్ర వేసుకున్న దార్శనికులు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ముఖ్యమంత్రిగా నవయుగ పాలకు శ్రీకారం చుట్టారన్నారు. అదేస్ఫూర్తితో సంక్షేమం, అభివృద్ధి మంత్రంతో రాష్ట్రాన్ని ఉన్నతివైపు నడిపించడంలో చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో కూటమి నేతలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



మాచర్ల, జనవరి 18 ప్రభాతవార్త: దుర్గి మండల కేంద్రంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవం కోసం చివరి నిమిషం వరకు పాటుపడ్డ మహనీయులు ఎన్టీఆర్ అని కొనియాడారు. పాలనాదక్షుడిగా ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలే సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం నేడు అనుసరిస్తోందని వివరించారు. కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టాభిరామ స్వామి ఆలయంలో వీల్ చైర్ల పంపిణీ



నరసరావుపేట జనవరి 18 ప్రభాతవార్త:: నరసరావుపేట పట్టణంలోని పట్టాభిరామ స్వామి ఆలయంలో ఆదివారం సాయంత్రం 30 మంది వికలాంగులకు వీల్ చైర్లను నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు.డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు గారి తల్లిదండ్రులైన చదలవాడ మోహన్ రావు, ధనలక్ష్మి దంపతులు మరియు నాగసరపు వీరాంజనేయులు గారి జ్ఞాపకార్థంగా ఈ వీల్ చైర్లను అందజేసినట్లు సంస్థ ప్రతినిధి నాగసరపు హనుమంత ప్రసాద్ తెలిపారు. సమాజ సేవే లక్ష యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, అవసరంలో ఉన్న వికలాంగులకు ఇదిఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ, వికలాంగుల జీవనంలో చిన్న సహాయమే అయినా పెద్ద మార్పును తీసుకురాగలదని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కూడా వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవసరమైన ప్రతిఒక్కరికీ తన వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.వీల్ చైర్లు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు రోజువారీ జీవనంలో ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయం సంస్థ చైర్మన్ గో నుగుంట్ల కోటేశ్వర్ధరావు,నల్లపాటి రామ చంద్ర ప్రసాద్, నాగసరపు సుబ్బరాయ గుప్తా,మన్నాన్ షరీఫ్,ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# ఎన్టీ రామారావు సేవలు చిరస్మరణీయం

కొల్లిపర, జనవరి 18, ప్రభాతవార్త:తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు,విశ్వ విఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు సేవలు చిరస్మరణీయమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భీమవరం చిన కోటిరెడ్డి అన్నారు.ఆదివారం కొల్లిపరలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీరామారావు 30వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చిన కోటిరెడ్డి ప్రసంగిస్తూ ఎన్టీరామారావు ప్రజల ఆరాధ్యదైవమన్నారు.అనేక భాషలకు సంబంధించి 303 చిత్రాలలో నటించిన ఎన్టీరామారావు పౌరాణిక,సాంఘిక,జానపద పా త్రలకు సంపూర్ణమైన న్యాయం చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన



పేర్కొన్నారు.రాముడు,కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలలో నటించి ప్రేక్షకుల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోవడం విశేషమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాజకీయాల్లోకి ప్రవేశించిన ఎన్టీరామారావు 1982 సంవత్సరం మార్చి 29వ తేదీ తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల వ్యవధిలోనే అధికార పగ్గాలు చేపట్టి ఏడు సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసి సంక్షేమ పథకాలను అమలు చేసారని ఆయన గుర్తు చేశారు.చైతన్య రథంపై ప్రచారం చేస్తూ "తెలుగుదేశం పిలుస్తోంది, రాకదలిరా" అనే నినాదం చేయించా న్నారు.ప్రపంచంలోనే తెలుగుజాతికి ఆత్మ గౌరవాన్ని తీసుకువచ్చిన ఘనత ఎన్టీరామారావుకే దక్కుతుందని చిన వెంకటరెడ్డి చెప్పారు.భారత రాజకీయాలలో చైతన్య రథాలపై ప్రచార పర్వానికి నాడు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టడమే ప్రధాన కారణమని ఆయన తెలిపారు.శ్రామికుని వలే ఖాకీ దుస్తులు ధరించి ప్రజలను చైతన్యపరిచి ప్రజల మనోభావా లకు తగిన విధంగా వ్యవహరిస్తూ అధికారం చేపట్టాక ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో కంచర్ల అమృతరాజు,భీమవరపు లంక కోటిరెడ్డి,ఆరిమండ వెంకటరెడ్డి.నక్కా సంసోను, కొల్లిపర శ్రీనివాసరావు,షేక్ రఫీ,ఆరిమండ రాధాకృష్ణారెడ్డి, భీమవరపు బసివి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవ శిఖరం స్వర్గీయ ఎన్టీఆర్

## ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు, జనవరి 18,ప్రభాతవార్త: తెలుగువారి ఆత్మ గౌరవ శిఖరం అన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు అని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. నియోజక







వర్గంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలో జరిగిన వర్ధంతి వేడుకలన్నిం టిలో ఎమ్మెల్యే నరేంద్రకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రతి పేదవానికి కూడు, గూడు, గుడ్డ, నీడ అందరికీ కల్పించాలని ఏర్పాటు చేసిన పార్టీయే తెలుగుదేశం అని చెప్పారు. టిడిపి బడుగు, బలహీన వర్గాలకు, అన్నీ సామాజిక వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ఏకైక పార్టీ టిడిపి, ఎన్టీఆరేనన్నారు. నటుడిగానే కాకుండా రాజకీయ వేత్తగా, ముఖ్యమంత్రిగా ఎవరికీ సాధ్యం కాని రికార్డులను సృష్టించిన బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలుగు ప్రజలందరి చేత అన్నా అని పిలిపించుకున్న మహా నాయకుడు నందమూరి తారకరామారావు అని చెప్పారు. ఎన్టీఆర్ మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన ఆశయాలను కొనసాగిస్తామని నరేంద్రకుమార్ తెలిపారు. చేబ్రోలు, నారాకోడూరు, తదితర చోట్ల పెద్ద ఎత్తున అన్న సంతర్పణలు, దుస్తులు పంపిణీలు, చీరల పంపిణీలు, రక్తదాన శిబిరాలు నిర్వహించి కార్యకర్తలు, నాయకులు ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గోవాడ వెంకటకృష్ణారావు, బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, చలమశెట్టి సీతారామయ్య, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, ఎద్దు సోంబాబు, తోటకూర నరేష్, మగ్బుల్‌బేగ్, తానికొండ లక్ష్మీనారాయణ, యరసాని శ్రీరామమూర్తి, కత్తుల రవికిరణ్, మహమ్మద్‌గౌస్, ఆరె వరప్రసాదరావు, చెన్నుపాటి భాస్కర్, పఠాన్ ఫైజుల్లాఖాన్, కరిముల్లా బాజి, ఇస్మాయిల్, శోభరాజ్ తదితరుల పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**వట్టిచెరుకూరు, జనవరి 18, ప్రభాతవార్త:** మండలంలోని అతి పెద్ద మేజర్ పంచాయతీ గ్రామం ముట్లూరు. అప్పట్లో ఆ గ్రామంలో ఉన్న సెయింట్



జేవియర్స్ ఉన్నత పాఠశాలలో 19861987 బ్యాచ్ కు చెందిన పదోవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ప్రారంభంలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. మేము ముట్లూరు గ్రామంలో పదవ తరగతి పూర్తయిన తర్వాత మళ్లీ 40 సంవత్సరాల తరువాత ఈ విధంగా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మేము ఈ రోజు ఇంత గొప్ప స్థాయికి రావడానికి మా గురువులే కారణమని తల్లి, తండ్రి తరువాత ఎవరైనా గురువులను గౌరవించాలని వివరించారు. త్రిమూర్తులు అంటే తల్లి, తండ్రి, గురువు అని, మేము గురుదక్షణ కింద వారికి ఏమిచ్చినా కాని వారి రుణం తీర్చుకోలేమన్నారు. ప్రతి వ్యక్తి తన జీవితంలో కత్తిపోటు తప్పినా గాని కలంపోటు తప్పదన్నారు. ఒక ఆఫీస్ లో చిన్న అటెండర్ స్థాయి నుంచి ఐఏఎస్ వరకు, దేశ అత్యున్నత పదవి అయిన ప్రధాని, రాష్ట్రపతి వరకు ఎవరైనా పాఠశాలకు వెళ్లకుండా గురువుల చేత విద్యాబుద్ధులు అభ్యసించకుండా ఏమి సాధించలేమని ఉద్ఘాటిం చారు.ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని అలాంటి గొప్ప ఉపాధ్యాయులు మాకు దొరకడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మాకు తల్లిదండ్రులు జన్మనిచ్చి ఈ ప్రపంచానికి పరిచయం చేస్తే, మేము ఇంత గొప్ప స్థాయికి ఎదగడానికి మా గురువులే కారణమని చెప్పారు. జీవితాంతం మా గురువులకు రుణపడి ఉంటామని వారిని ఎల్లవేళలా గుర్తించుకుంట ామని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే అప్పటి గురువులు శౌరీలు, నాదెండ్ల అప్పారావు, గోరంట్ల ప్రేమయ్య, మందగిరి జోజయ్య, మరియదాసు, అంతయ్య, సుందర్రావులు మాట్లాడుతూ..చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ పూర్వ విద్యార్థులందరినీ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయులకు శిష్యులు (విద్యార్థులు) తమకంటే ఉన్నత స్థాయికి ఎదిగితే అంతకు మించిన గురుదక్షిణం మరొకటి లేదని వివరించారు. విద్యార్థులందరూ గొప్పస్థాయికి ఎదిగి కుటుంబ సమేతంగా సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. అనంతరం వారికి విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులకు పూల మాలలు, శాలువాలు, మొమెంటోలతో ఘనంగా సత్కరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 65 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని, ఆనాటి పాఠశాల మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుని, ఆనాటి తరగతి గదులను నిశితంగా పరిశీలించి భావోద్వేగానికి గురయ్యారు. ఒకరినొకరు అలింగనం చేసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ స్థితిగతులను ఒకరితో ఒకరు పంచుకున్నారు. పిల్లాపాపలతో, కుటుంబ సమేతంగా ఉత్సాహంగా, ఉల్లాసంగా పాఠశాల ప్రాంగణంలో ఉదయం నుండి సాయంత్రం వరకు గడిపారు. సెల్ఫీ ఫోటోలు తీసుకున్నారు. స్నేహభావం, అనుబంధం, కృతజ్ఞతలతో నిండిన ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థులందరికీ మరపురాని అనుభూతిని మిగిల్చిందని నిర్వాహకులు తెలిపారు. ప్రారంభంలో విద్యాబుద్ధులు నేర్పి మృతి చెందిన గురువులకు, తోటి విద్యార్థులకు ఒక నిమిషం మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఎన్నారై ఉయ్యూరు వినోద్, తోటకూర ధనుంజయరావు, సాంబశివరావు,గణేష్, ప్రకాష్,అన్నవరపు బాబురావు, దుద్దు రమేష్ బాబు, మందపాటి మోహన్ కుమార్, ఉయ్యూరు శ్రీనివాసరావు, సువర్ణలత మందగిరి, అనురాధ, పద్మజా, విజయలక్ష్మి, ప్రశాంతి, మాధవి, కాంగోను అంతయ్య, తదితర పూర్వ విద్యార్థులు, గురువులు, పాల్గొన్నారు.

# తెలుగు జాతి పౌరుషాన్ని నిలబెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ : ఎమ్మెల్యే రామాంజనేయులు

**వట్టిచెరుకూరు, జనవరి 18, ప్రభాతవార్త:** తెలుగు జాతి పౌరుషాన్ని నిలబెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని ప్రత్తిపాడు శాసనసభ్యులు, జిల్లా మాజీ కలెక్టర్, పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, భారతీయ చలనచిత్ర నటుడు, నిర్మాత, రాజకీయ నాయకుడు, యుగ పురుషుడు, రాజకీయాలకు సరికొత్త అర్థం చెప్పిన మహా నాయకులు, తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని ఆ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు రామాంజనేయులు హాజరై దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..మరణం లేని జననం ఎన్టీఆర్ దని, శారీరకంగా అయన మనకు దూరమైన మన రాష్ట్రానికి, తెలుగు వారికీ చేసిన సేవలు చిరస్థాయిగా మిగిలిపోతా యన్నారు. అందుకే అయన జననం మరణం లేని జననమని, 1982లో తెలుగు జాతి పౌరుషాన్ని నిలబెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. 1975లో ఉమ్మడి రాష్ట్ర విద్యా సాంస్కృతిక శాఖ మంత్రిగా ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలను దిగ్విజయవంతంగా నిర్వహించి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరినీ ఒకే వేదికపైకి తెచ్చి తెలుగు భాష ఔన్నత్యం చాటిచెప్పి తెలుగు భాషకు



పునరుజ్జీవం కల్పించిన మహా పురుషుడని తెలిపారు. భాష నశిస్తే జాతి నశిస్తుందన్న వాస్తవాన్ని ప్రతి తెలుగు వారు గుర్తించి, తెలుగు భాషను గౌరవించి తెలుగు జాతి కోసం తెలుగు భాష కోసం చిరస్మరణీయ కృషి చేసిన ఎన్టీఆర్ స్ఫూర్తితో తెలుగు భాష వికాసానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతులకు ఉచిత విద్యుత్, మండల వ్యవస్థ ద్వారా స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగునీరు, తాగునీటి వంటి ప్రాజెక్టులు, అనితరసాధ్యమైన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో చరిత్ర గతినే మార్చారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఆయన వేసిన బాటే మనందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి 40 సంవత్సరాలు గడుస్తున్నా మూలాలు మర్చిపోకుండా ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాజకీయ పార్టీలు సేవా కార్యక్రమాలు చేయడం అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతేనని తెలియజేశారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గుర్తుచేశారు. ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకు ద్వారా పేదలకు రక్తాన్ని ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టారని, బసవ రామ తారక క్యాన్సర్ హాస్పటల్ ద్వారా ఎంతోమంది పేదలకు విశిష్ట సేవలు అందిస్తున్నారని వివరించారు. ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తామని ఈ సందర్భంగా నేతలు ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మర్రి సాంబశివరావు, గ్రామ సర్పంచ్ ఆరుమళ్ళ విజయ్ కుమార్, ఉప సర్పంచ్ ఎడ్లపల్లి సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు ఏదుపాటి శివయ్య, ఎంపిటిసి సభ్యులు భీమినేని కోటేశ్వరరావు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**పెదనందిపాడు జనవరి 18 (ప్రభాతవార్త)** దివంగత మాజీ ముఖ్యమంత్రి నటరత్న పద్మశ్రీ డాక్టర్ ఎన్టీ రామారావు 30 వ వర్ధంతి వేడుకలను



ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో ఎన్టీఆర్ అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.జోహార్ అన్న ఎన్టీఆర్ అంటూ ఆయా గ్రామాల పెద్దలు, కూటమి నాయకులు, ఎన్టీ ఆర్ అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకుల తో వినాదాల తో పేదలకు దుస్తులు పంపిణీ చేయటమే కాకుండా పలు గ్రామాల్లో ఉన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వరగాని లో ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్నుపాటి శివ నాగేశ్వరావు, మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బండారు రాంబాబు . బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు వెలగా గంగాధర్ రావు. వరగాని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపాటి సురేంద్రబాబు. జనసేన నాయకులు శ్రీనివాసరావు . అనీల్,సురేష్, కుమార్, రాజేష్, కృష్ణ, శశి తదితరులు ఎన్టీఆర్ విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రమైన పెదనందిపాడు. లో పత్తిపాడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాగంటి సత్య హర్ష. మండల మైనార్టీ అధ్యక్షులు ఖలీల్ . నూతి శ్రీనివాసరావు. గ్రామ పార్టీ అధ్యక్షుడు రావి శివరామకృష్ణయ్య. కట్టా రామరాజు. నాగులపాడు లో సంఘం డైరీ డైరెక్టర్ గొల్లపూడి శ్రీనివాసరావు. కాపు వెంకట సుబ్బారావు. పలువురు టిడిపి బిజెపి కూటమి నాయకులు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**తెనాలి మున్సిపాలిటీ జనవరి18(ప్రభాతవార్త):** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,తెలుగువారి ఆరాధ్య దైవం,మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతిని పట్టణంలో ఆయన అభిమానులు ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని మాంటిస్సోరి స్కూలు వద్ద ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి,4వ వార్డు కౌన్సిలర్ అడుసుమల్లి వెంకటేశ్వరరావు,వార్డు పార్టీ అధ్యక్షులు వట్టికూటి సుబ్బారావు ఆధ్వర్యంలో, స్థానిక కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలకు అల్పాహారం ఏర్పాటు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా 4వ వార్డు కౌన్సిలర్ అడుసుమల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, తెలుగు వారి గుండెల్లో రాముడిగా కృష్ణుడిగా చిరస్మరణీయమైన తేజో రూపంతో కొలువై ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు భౌతికంగా మన నుండి దూరం అయ్యి 30 సంవత్సరాలు జరిగిన నేటికీ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం గానే వెలుగుందుతున్నాడని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రాజకీయ పార్టీ స్థాపించి తొమ్మిది నెలల్లోని అధికారం చేపట్టి బడుగు బలహీన వర్గాలకి అనేక సంక్షేమ పథకాలు తో ముఖ్యంగా పేదవాడికి కూడు గూడు నీడ అనే నినాదంతో వారి మనసుల్లో ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్న స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం అని తెలుగుజాతిలో ఆయనకు ప్రత్యేక స్థానం



ఉందన్నారు. అనంతరం 4వ వార్డ్ పార్టీ అధ్యక్షులు వట్టికూటి సుబ్బారావు మాట్లాడుతూ, స్వర్గీయ ఎన్.టి.రామారావు తెలుగు భాషాభిమాని గానే కాకుండా,తెలుగువారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయుడని, పేదవారి సేవలోనే నిజమైన ఆనందం ఉందని నమ్మిన వ్యక్తిని,ఎంతోమందికి రాజకీయభిక్ష కల్పించిన స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగువారిగా మనమందరం గర్వపడాలని,క్రమశిక్షణతో కూడిన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు,తెలుగు మహిళలు, పెద్ద ఎత్తున ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్జీవోలు ప్రభుత్వానికి కీర్తి ప్రతిష్టలు పెంచే విధంగా పనిచేయాలి : ఎమ్మెల్యే నరేంద్రకుమార్

**పొన్నూరు, జనవరి 18,ప్రభాతవార్త:** ఎన్జీవోలు ప్రభుత్వంలో భాగస్వాములని, కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేవిధంగా పనిచేయాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర ఆవిష్కరించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు వేములు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఇంటూరి శ్రీకాంత్, గాదెలవర్తి కిరణ్‌చంద్, డి.రామరాజు,



కుమార్ కోరారు. మండల పరిధిలోని చింతలపూడి ఎమ్మెల్యే ధూళిపాళ్ళ స్వగృహంలో ఆదివారం ఎన్జీవో అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అర్హులందరికీ చేర్పించే బాధ్యత అధికారుల దేనన్నారు. నూతన సంవత్సర క్యాలెండర్‌ను కోశాధికారి సోయబ్‌ఖాన్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎన్.శైలజ, కార్యదర్శి ఎన్.శ్రీనివాస రావు, సహ కార్యదర్శి యలవర్తి భాస్కరరావు, ఆర్గనైజర్ ఎం.హరీష్‌బాబు, ఎజిపి వట్టికూటి లీలాప్రసాద్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కారుమూరి ప్రకాష్, నాయకులు మాదల వెంకటేశ్వరరావు, చలమశెట్టి సీతారామయ్య, తానికొండ లక్ష్మీనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో ఎన్టీఆర్ ఫిల్మ్ సిటీ ఏర్పాటుచేయండి -మా ఎపి ప్రతిపాదన

**తెనాలి టౌన్ జనవరి18(ప్రభాతవార్త):** లెజెండరీ నటుడు స్వర్గీయ నందమూరి తారక రామరావు పేరుతో నూతన రాజధాని అమరావతిలో ఎన్టీఆర్ ఫిలిం సిటి ఖఏర్పాటు చెయ్యవలసిందిగా మూవీ ఆర్టిస్టు అసోసియేషన్



ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్( మా ఏపి)ప్రతిపాదన చేసింది.ఈమేరకు సంస్థ వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్ రాజా ఆదివారం పెదరావూరు ఫిలిం స్టూడియోస్‌లో జరిగిన ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సమావేశంలో తీర్మానం చేశారు.తీర్మాన ప్రతిని ప్రభుత్వానికి పంపించినట్లుగా మీడియాకు ఆయన తెలిపారు.కనిపించని దేవుళ్ల రూపాలకు కనిపించే ప్రతిరూపం ఎన్టీఆర్ అన్నారు. శ్రీక్రుష్ణుడు, రాముడు, భీముడు, ధుర్యోధనుడు,కర్ణుడు లాంటి పాత్రలు భారత దేశంలో ఎన్టీఆర్ లా నటించ గలవారెవ్వరూ లేరని ఆయన వివరించారు. యూనివర్సిటీ స్థాయిలో నటనా శిక్షణ తరగతులను ఎన్టీఆర్ పేరిట బాచిలర్ డిగ్రీలో అకడమిక్ కోర్సుగా పెట్టాలనే ఆలోచన ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర అభివృద్ధి కార్పోరేషన్ కు లేకపోవడం దురదృష్టకరమని దిలీప్ రాజా అభిప్రాయం వ్యక్త చేశారు. సమావేశానికి ముందు ఎన్టీఆర్ చిత్రపటానికి ఖిమా ఏపిఖి సభ్యులు నివాళులర్పిం చారు.కార్యక్రనమలో దర్శకుడు అచ్చన శ్రీనివాస్ యాదవ్,సహాయ దర్శకులు గాజులపల్లి రాముడు, నరేష్ దోనే పాల్గొన్నారు.

# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం

**తెనాలి టౌన్ జనవరి18(ప్రభాతవార్త):** రోటరీ క్లబ్ ఆఫ్ ఆంధ్రప్యారిస్ ఆధ్వర్యంలో ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారిచే ఉచిత నేత్ర వైద్య శిబిరం ఆదివారం స్థానిక సుల్తానాబాద్ లోని శ్రీనివాస కళ్యాణం



మండపంలో క్లబ్ అధ్యక్షులు రావి కృష్ణమోహన్,కార్యదర్శి దేవరపల్లి సాగర్ బాబు, కోశాధికారి ముక్కామల మధుబాబు,పర్యవేక్షణలో జరిగింది.ఈ శిబిరంలో సుమారుగా 200 పైగా కంటి సమస్యలు ఉన్నవారికి నేత్ర వైద్యపరీక్షలు నిర్వహించారు.వీరిలో 50 కి పైగా శుక్లాల ఆపరేషన్ చేయవలసి ఉన్నదని నేత్ర నిపుణులు తెలియజేశారు. వారికి ఉచితముగా ఆపరేషన్లు నిర్వహిస్తామని, కళ్ళజోళ్ళు అవసరమైన వారికి తక్కువ ధరలో క్లబ్ ద్వారా ఏర్పాటు చేస్తామని క్లబ్ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, రోటరీ 3150 అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్ పాల్గొని,అందరికీ చూపు ముఖ్యమైనది కావున అటువంటి శిబిరం ఏర్పాటు చేయటం చాలా అభినందనీయం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎల్వి ప్రసాద్ ఇన్స్టిట్యూట్ నుండి ఎల్. పిచ్చిరెడ్డి,ఎన్ రంజిత్ కుమార్, సరళ, నవీన్,ఆనందకుమారి, సుచిత్ర,మాధవి,చిరంజీవి ఆప్టికల్,రోటరీ క్లబ్ వైకుంటపురం అధ్యక్షులు నల్లూరు వెంకటేశ్వరరావు, రోటరీ సభ్యులు కోగంటి రోహిత్,ఆవుల దశలరామయ్య,యుగంధర్, విజయ్,గుమ్మడి ప్రసాద్, మల్లాది అర్జున్,సంపత్ వర్మ, ఆలపాటి వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఎన్టిఆర్ చిత్రాలతో కూడిన క్యాలెండర్ ను, శాసనమండలి సభ్యులు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ చేతుల మీద ఆవిష్కరించబడినది. అదేవిధంగా 16 వార్డు కౌన్సిలర్ దివి అనిత సూచనలతో, వార్డులోని ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థి కొడాలి వంశీకృష్ణ కు ఆలపాటి రాజేంద్రప్రసాద్ చేతుల మీదగా ఈదర రామారావు చారిటబుల్ ట్రస్ట్ తరఫున ల్యాప్ టాప్ ట్రస్ట్ అధ్యక్షులు ఈదర వెంకట పూర్ణ చంద్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ కుద్దూస్,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంతానంలేని దంపతులకి ఉచిత వైద్యం అందిస్తున్న డాక్టర్ సత్యన్నారాయణ మూర్తి

**తెనాలి మున్సిపాలిటీ జనవరి18(ప్రభాతవార్త):** సంతానం లేని దంపతులకు ఉచిత ఆయుర్వేదవైద్యం అందిస్తున్న ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ సత్యనారాయణ మూర్తి. పట్టణంలోని రామలింగేశ్వరపేటలో గత 30 సంవత్సరాలుగా పేదలకు ఉచితవైద్యం అందిస్తూ, ఆయుర్వేద వైద్యశాస్త్రంలో ఎన్నో డిగ్రీలు అందుకొని, సమాజసేవలో తనవంతుగా, బాధ్యతతో కూడిన వైద్య వృత్తి నిర్వహిస్తున్న డాక్టర్ సత్యనారాయణ మూర్తి,ఈ ఆదివారం ప్రత్యేకించి అమావాస్య రావటం అందుచేత, పిల్లలు లేని దంపతులకు ఉచితంగా ఆయుర్వేద మందులు అందిస్తూ,ఈ అమావాస్య రోజున మందులు వాడుకుంటే వారికి సంతానం కలిగే అవకాశం ఉందని, గతంలో చాలా సందర్భాల్లో ఇది రుజువైందని,ఆ



విధంగా సంతానం కలిగిన దంపతులు నేటికీ తన వద్దకు వస్తుంటారని డాక్టర్ సత్యనారాయణ మూర్తి తెలిపారు.ఆదివారం నాడు అమావాస్య రోజున ఉదయం 8 గంటల నుంచి ఫ్రీగా ముందు అందచే కావున ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ శిబిరంలో తెనాలి పట్టణం మరియు రూరల్ గ్రామాల నుండే కాకుండా సమీప ప్రాంతాల నుండి పురుగు జిల్లాల నుండి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# పద్య పటన పోటీలలో ప్రథమ బహుమతి పొందిన నాగేశ్వరావు

**పెదనందిపాడు జనవరి 18 (ప్రభాతవార్త)** పెదనందిపాడు శివాలయ ప్రాంగణంలో ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు నిర్వహించిన పౌరాణిక పద్య పటన పోటీలలో ప్రథమ బహుమతిని మెమొంటోను చీరాలకు చెందిన కళాకారుడు కే నాగేశ్వరావు దాత కొల్లా సుబ్బారావు ద్వారా అందుకున్నారు. ద్వితీయ బహుమతిని బలిజేపల్లికి చెందిన కళాకారుడు అంజిరెడ్డి అందుకోగా. తృతీయ బహుమతిని సత్తెనపల్లి ఉప్పలపాడు చెందిన కళాకారుడు ఏడుకొండలు అందుకున్నారు. చతుర్థి బహుమతిని ఇంకొల్లుకు చెందిన కళాకారుడు సుబ్బారావు అందుకున్నారు. ఈ పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన మొత్తం 34 మంది కళాకారులు పాల్గొన్నారు. నగదు బహుమతులుగా ప్రథమ బహుమతిని లావు ఆదిశేషయ్య. ద్వితీయ బహు మతిని రావిపూడి శ్రీనివాస రావు. తృతీయ బహుమతిని ఎలిశెట్టి రమణ. చతుర్థి బహుమతిని కొల్లా సుబ్బా రావులు అందజేయగా. జ్ఞాపికల ను మేడూరి సుబ్బారావు. కళాకారులకు. పోటీల నిర్వాహకులకు ఉప్పుటూరి భద్రయ్య భోజన వసతి కల్పించారు. పోటీల నిర్వహణ కమిటీ



సభ్యులుగా డాక్టర్ కే రామకృష్ణ. బి లక్ష్మణ రాజు. ఎం రమేష్ బాబు. సిహెచ్ రాములు వ్యవహరించారు. పోటీల న్యాయ నిర్ణయతగా ఎస్ కొండయ్య చౌదరి. డాక్టర్ రజాక్. బి లక్ష్మణ రాజులు వ్యవహరించారు.

